1 నుంచి యోగా బ్యాచ్ ప్రారంభం

ప్రజాశక్తి - కడప అర్బన్ : పటేల్ రోడ్డులో ఉన్న మిత్ర యోగా సెంటర్ లో 30 రోజుల పాటు నిర్వహించబడే యోగా శిక్షణ కొత్త బ్యాచ్‌ను సెప్టెంబర్ 1 నుంచి ప్రారంభిస్తున్నట్లు యోగానిపుణులు డాక్టర్ కల్పన, డాక్టర్ రంగనాథరెడ్డి ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. శిక్షణలో రోగనిరోధక శక్తిని పెంచుకోవడానికి, మానసిక ఒత్తిడిని తగ్గించుకోవడానికి, అధిక బిపి, డయాబెటిస్, ఒబేసిటీ, థైరాయిడ్, పిసిఒడి వంటి దీర్ఘకాలిక సమస్యల నివారణకు అవసరమైన యోగాసనాలు, ప్రాణాయామం, సూర్యన మస్కారాలు, షట్ క్రియలు, ధ్యానం వంటి యోగ ప్రక్రియలను శాస్త్రీయంగా సాధన చేయిస్తామని తెలిపారు శిక్షణ ఉదయం 5.45 గంటల నుంచి 7.00 గంటల వరకు మొదటి బ్యాచ్, ఉదయం 8.30 గంటల నుంచి 10 గంటల వరకు మహిళలకు రెండో బ్యాచ్, సాయంత్రం 5.30 గంటల నుంచి 6.30 గంటల వరకు మూడవ బ్యాచ్ ఉంటుందని పేర్కొన్నారు. 9848861206, 70132389 సంప్రదించవచ్చని తెలిపారు.

సమగ్రంగా చర్చించేనా?

- ఖరీఫ్‌పై లోతైన చర్చ అవసరం
- యూరియా కొరతపై నివారణేదీ
- కదలని ఉక్కు పరిశ్రమ పనులు
- నేడు జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం

జిల్లా ప్రగతిపై సమగ్రంగా చర్చించడంపై సందేహం నెలకొంది. జిల్లాలోని 10 నుంచి 12 ప్రధాన ప్రభుత్వ శాఖలకు చర్చను పరిమితం చేస్తుండడం విమర్శలకు ఆస్కారాన్ని కలిగిస్తోంది. శనివారం జడ్‌పి చైర్మన్ రామగోవిందరెడ్డి అధ్యక్షతన జిల్లా సర్వసభ్య సమావేశం నిర్వహణకు సర్వం సిద్ధమైంది. ఖరీఫ్‌లో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల్లో సాగని సాగు, రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం కారణంగా అందరికీ అందని అన్నదాత సుఖీభవ, వృద్ధాప్య, వికలాంగ పింఛన్ల తొలగింపు వంటి సమస్యలపై లోతుగా చర్చించాల్సిన అవసరం ఉంది. జిల్లా ప్రగతి చోదకశక్తులైన వ్యవసాయ, పారిశ్రామిక, నీటిపారుదల, విద్య, వైద్య విభాగాలు ఎదుర్కొంటున్న ప్రతికూలతలు జిల్లా ప్రగతిని ప్రశ్నార్థకం చేస్తున్నాయి. జిజిహెచ్ సూపర్‌స్పెషాలిటీ, క్యాన్సర్ విభాగాలకు వైద్యనిపుణులు, నర్సింగ్, టెక్నీషియన్స్ కొరతపై దృష్టి సారించాలి. పారిశ్రామిక, విద్య విభాగాల్లో కీలకమైన కొప్పర్తి, ఉక్కు పరిశ్రమ, ఆర్కిటెక్షర్ యూనివర్శిటీ నిర్మాణ పనులపై చర్చించాల్సి ఉంది.

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

జిల్లా రైతాంగం ఎరువుల కొరతతో సతమతమవుతోంది. ఖరీఫ్ చివరి వారంలో కురిసిన అరకొర వర్షాల నేపథ్యంలో సాగు ఊపందు కుంది. ఫలితంగా యూరియా, డిఎపి తదితర ఎరువుల కొరత తలెత్తింది. జిల్లాలో వరి, వేరుశనగ, పత్తి పంటలు ప్రధానమైనవి. బంగాళాఖాతంలో ఇటీవల ఏర్పడిన అల్పపీడనం కారణంగా అరకొర వర్షాలు కురవడంతో ఆయకట్టు తోపాటు మెట్టప్రాంతాల్లో రైతులు విత్తడం సాగు ఊపందుకుంది. జిల్లా అవసరాలకు సరిపడా ఎరువులను అందుబాటులో ఉంచక పోవడంతో రైతాంగం తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంది. కలెక్టర్, మొదలుకుని అధికారులు చెప్పేది ఒకటి, క్షేత్రస్థాయిలో పరిస్థితి మరోలా ఉండడాన్ని గమనించాల్సి ఉంది. ఉద్యాన పంటలైన చీనీ, ఉల్లి ధరలు గణనీయంగా పడిపోవడం ఆందోళన కలిగిస్తోంది. బడ్జెట్‌లో ప్రతి పాదించిన ధరల స్థిరీకరణనిధి సహాయంతో ఆదుకోవాల్సిన అవసరం ఉరుముతోంది.

జిల్లాలో 3.16 లక్షల ఎకరాల్లో సాగు చేయడం తెలిసిందే. పంటల దిగుబడులన్నీ ఒక్కసారిగా రావడంతో మార్కెట్లో ధరల కొరత ఏర్పడింది. ప్రభుత్వమే ఉత్పాతనల్ని కొను గోలు చేయాల్సిన అవసరం ఉరుముతోంది. రైతుల భూముల వివరాలను ఆన్ లైన్ చేయక పోవడంలో రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం అడుగునా కనిపిస్తోంది. వీరి నిర్లక్ష్యం కారణంగా సర్కారుకు చెడ్డపేరు వస్తోందనే సంగతిని అధికారులు, రాజకీయ నాయకత్వం గుర్తించాల్సిన అవసరం ఉంది. నేటికీ చాలామందికి తల్లికివoదనం, ఫీజురీయింబర్స్‌మెంట్ జమ చేయక పోవడంపై నిలదీయాల్సిన అవసరం ఉంది. రాష్ట్రంలో కూటమి సర్కారు అధికారంలో ఉండడంతో జిల్లా పాలనా యంత్రాంగం ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపడంలో మీనమేషాలు లెక్కిస్తుండడం ఆందోళన కలిగిస్తోంది. వైద్యసేవల తీరుతెన్నులను పరిశీలిస్తే జిజిహెచ్ సూపర్‌స్పెషాలిటీ, కేన్సర్ విభాగాలకు వైద్యనిపుణులు, నర్సింగ్ సిబ్బంది, ఆధునిక పరికరాల ఆపరేటర్ల నియామకం వంటి అంశాలపై స్పష్టతను రాబట్టడంలో జిల్లా పరిషత్ పాలనా యంత్రాంగం విఫలమవుతోంది. అన్నమయ్య ప్రాజెక్టు పునరుద్ధరణ, శ్రీనివాసపురం రిజర్వాయర్ల పనులను పూర్తి చేయాల్సి ఉంది. జిఎన్ఎస్ఎస్ ఫేజ్-2 పనుల్లో కదలిక, హంద్రీనీవా నుంచి కుప్పానికి తరించిన కృష్ణాజలాలు, అన్నమయ్య జిల్లాలోని శ్రీనివాసపురం రిజర్వాయర్‌ను

ఎందుకు రాలోదో నిలదీయాల్సి ఉంది. కడప మున్సిపల్ కార్పొరేషన్‌లో దేవునికడప రహదారి విస్తరణ పెండింగ్, నాలుగు స్ట్రోమ్ డ్రెయిన్ పనుల పురోగతి ప్రశ్నార్థంకగా మారింది. గండికోట, సోమశిల, పైడిపాలెం నిర్వాసితుల మొరను ఆలకించే నాధుడే కరువయ్యారు. సర్వరాయసాగర్, బ్రహ్మసాగర్, చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ పరిధిలోని లింగాల కాల్వ లీకేజీ, యురేనియం పైప్‌లైన్ పనుల నత్తనడకను సమీక్షించాలి. యురేనియం వ్యర్థాల నిర్వహణలోని టెయిల్ పాండ్ పటిష్టతను సమీక్షిం చాల్సి ఉంది. యర్రబల్లి-పార్నపల్లి పైప్‌లైన్ పనుల ఆలస్యం కారణంగా యురేనియం నిర్వాసిత గ్రామా లకు తాగునీటి సమస్య ఎప్పటికి పరిష్కా రమవు తుందో తెలియలేదు. గండికోట నిర్వాసితు లకు అదనపు పరిహారం హామీ అమలు కావడం లేదు.

ఉక్కు పరిశ్రమ పురోగతి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న సామెతను తలపిస్తోంది. 2024 సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో అధికార, ప్రతి పక్షాలు అధికారం కోసం పరస్పరం పోటీలు పడి ఇచ్చిన హామీల్లో ఉక్కు పరిశ్రమ ఒకటి, అటువంటి ఉక్కు పరిశ్రమ ఏర్పాటులో ఆశించిన పురోగతి కనిపించడం లేదు. కంపెనీ పరిమాణం, ఉత్పాదనం, ఉద్యోగితను అమాంతం తగ్గించి మొక్కుబడిగా జెఎస్‌డబ్ల్యూ కంపెనీకి అప్పగించడంపై ఆశలు సన్నగిల్లిన వాతావరణం కనిపిస్తోంది. 2019 సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో అప్పటి ముఖ్యమంత్రి హోదాలో చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ ఏమిటి, ఇప్పుడు ఆచరణలో జరుగుతున్నదేమిటనే చర్చ నడుస్తోంది. ఇప్పటికైనా జిల్లా పరిషత్ పాలకవర్గం జిల్లా సమగ్రాభివృద్ధిపై సమగ్రంగా చర్చించాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పడంలో సందేహం లేదు.

మాట్లాడుతున్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు

8, 9,10వ తేదీల్లో కడపలో

వ్య.కా.స జాతీయ సమావేశాలు

- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి - కడప అర్బన్

అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ సమావేశాలు సెప్టెంబర్ 8, 9,10వ తేదీల్లో కడపలో నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ప్రధాక కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం సిఐటియు జిల్లా కార్యాలయంలో ప్రజా సంఘాల సన్నాహక సమావేశం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు శివకుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 8వ తేదీ ఉదయం 10 గంటలకు కొత్త బస్టాండ్ నుంచి భారీ ప్రదర్శన ప్రారంభమవుతుందని చెప్పారు. అక్కడి నుంచి 11 గంటలకు పాతబస్టాండ్‌కు చేరుకుంటుందని పేర్కొన్నారు. అక్కడ బహిరంగ సభ నిర్వహిస్తారని తెలిపారు. 22 రాష్ట్రాల నుంచి 200 మంది ప్రతినిధులు వస్తున్నారని చెప్పారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఆర్థివేత్తలు, వ్యవసాయ రంగ నిపుణులు హాజరవుతారని పేర్కొన్నారు. మూడు రోజుల పాటు నిర్వహించే సమావేశాల్లో నాలుగు సెమినార్లు ఉంటాయని తెలిపారు. వ్యవసాయ సమస్య, వ్యవసాయ కార్మిక సంఘం కార్మికుల వలసలు, ప్రభుత్వ విధానాలు, ఎగుమతుల, దిగుమతుల సుంకాలు, సంక్షేమ రంగం, రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ప్యాకేజీలు, కడప అభివృద్ధిపైన రకరకాల సెమినార్లు ఉంటాయని చెప్పారు. ఇప్పటికే ఏడు కమిటీలను ఏర్పాటు చేశామన్నారు. సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు జి.చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి అన్వేష్, సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీనివాసులురెడ్డి, మనోహర్, జెవివి నాయకులు రాజశేఖర్ రాహుల్, గోపాలకృష్ణయ్య, మహేష్, రామమోహన్, వెంకటేశ్వర్లు, వివిధ ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

దోబీఘాట్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్, ఎస్‌పి, జాయింట్ కలెక్టర్

పకడ్బందీగా సిఎం పర్యటన ఏర్పాట్లు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సెప్టెంబర్ ఒకటవ తేదీన రాజంపేట మండలంలో పర్యటించనున్నారు. సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు. లబ్ధిదారులతో ముఖాముఖి మాట్లాడుతారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను శుక్రవారం సాయంత్రం కలెక్టర్ శ్రీధర్ చామకూరి, జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, ఎస్పి విద్యాసాగర్ నాయుడు, రాజంపేట తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి చమర్తి జగన్మోహన్‌రాజుతో కలిసి హెలిప్యాడ్‌తో పాటు కార్యకర్తలతో సమావేశం నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లపై బోయినపల్లిలో పర్యటించారు. బోయినపల్లిలోని వైజంక్షన్‌కు సమీపంలో చర్చి వద్ద హెలికాప్టర్ ల్యాండింగ్ అయ్యేందుకు పరిశీలన చేశారు. ముఖ్యమంత్రి రజకులను పరామర్శించేందుకు గాను రజకుల దోబీఘాట్‌ను పరిశీలించారు. మదనగోపాలపురం వెళ్లే రహదారిలోని రాజీవ్ స్వగృహకు ఎదురుగా ఉన్న స్థలాన్ని సభకు, ఎంజీపురం పంచాయతీలోని ఇసుకపల్లికి వెళ్లే రహదారిలోని స్థలాన్ని కార్యకర్తల సమావేశానికి అవసరమైన ప్రాంతాలను పరిశీలించారు. వాహనాల పార్కింగ్ కోసం పాత ఆర్‌డిఒ కార్యాలయం వద్ద పరిశీలించారు. ముఖ్యమంత్రి కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లు, ప్రదేశాల ఎంపికపై రేపటితో పూర్తి సమాచారం అందనుంది. కార్యక్రమంలో రాజంపేట సబ్ కలెక్టర్ హెచ్.ఎస్.భావన, ఎఎస్పి మనోజ్ రామనాథ్ హెగ్డే, తహశీల్దార్ పీర్ మున్నీ, పట్టణ సిఐ నాగార్జున, మన్నూరు సిఐలు ప్రసాద్ బాబు, బి.వి.రమణ, టిడిపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేటి నుంచి అండర్-23 క్రికెట్ మ్యాచ్‌లు

ప్రజాశక్తి - కడప

జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 30 నుండి కడపలోని వైఎస్ రాజారెడ్డి ఎసిఎ స్టేడియం, కెఎస్ఆర్ఎం క్రికెట్ మైదానం లో ఎసిఎ సౌత్ జోన్ అండర్- 23 మల్టీ డే క్రికెట్ టోర్నమెంట్ మ్యాచ్‌లు ప్రారంభం కానున్నాయి. ఈ టోర్నమెంట్‌లో ఆంధ్ర సౌత్ జోన్‌ప చెందిన కడప, కర్నూలు, చిత్తూరు, నెల్లూరు, అనంతపురం జిల్లా జట్లు పాల్గొంటున్నాయి. రెండు మైదానాలను జిల్లా క్రికెట్ అసోసియేషన్ సిద్ధం చేసింది.ప్రారంభ మ్యాచ్‌లలో రాజారెడ్డి ఎసిఎ స్టేడియంలో కర్నూలు- నెల్లూరు జట్లు, కెఎస్ఆర్ఎం క్రికెట్ మైదానంలో కడప- చిత్తూరు జట్లు తలపడనున్నాయి.

యూరియా కోసం క్యూ కట్టిన రైతులు

ప్రజాశక్తి- ఖాజీపేట

ఖరీఫ్ సీజన్ మొదలు కావడంతో రైతులు వ్యవసాయ పనులలో నిమగ్నమయ్యారు. ప్రస్తుతం వరినాట్లు జోరుగా సాగుతున్నాయి. ప్రభుత్వానికి, అధికార యంత్రంగానికి ముందుచూపు లేకపోవడం, రైతు అవసరాలను అంచనా వేయకపోవడంతో రైతులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ప్రభుత్వం గ్రామ సచివాలయాల ద్వారా యూరియాను పంపిణీ చేస్తున్నా తగినంత మేరకు సరఫరా కావడం లేదు. రావులపల్లె పంచాయితీకి ప్రభుత్వం ఇటీవల 400 బస్తాల యూరియాను మంజూరు చేసింది. రైతుల అవసరాలకు ఏమాత్రం సరిపోవని అదనంగా మంజూరు చేయాలని రైతును కోరుతున్నారు. శుక్రవారం గ్రామంలో యూరియా పంపిణీ చేయగా రైతులు భారీగా క్యూ కట్టారు. యూరియాకు ఇంత ఇబ్బందులు ఎప్పుడూ పడలేదని , ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యమే ప్రధాన కారణమని రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం స్పందించి రైతుల అవసరాల మేరకు యూరియాను సరఫరా చేయాలని కోరుతున్నారు.

యూరియా కోసం బారులు తీరిన రైతులు

తెలుగు భాషకు గొడుగు పట్టిన 'గిడుగు'

- పాఠ్య పుస్తక ప్రచురణల రాష్ట్ర డైరెక్టర్ మధుసూదన్‌రావు

ప్రజాశక్తి - కడప అర్బన్

వ్యావహారిక భాష ఉద్యమానికి శ్రీకారం చుట్టి సఫలీకృతుడై తెలుగు భాషకు గొడుగు పట్టిన గిడుగు రామ్మూర్తి పంతులు చిరస్మరణీయులని పాఠ్య పుస్తక ప్రచురణల రాష్ట్ర డైరెక్టర్ మధుసూదన్‌రావు పేర్కొన్నారు. తెలుగు భాషా దినోత్సవం పురస్కరించుకుని యుటిఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన తెలుగు భాషా దినోత్సవ వేడుకల్లో గిడుగు వెంకట రామ్మూర్తి పంతులు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యావహారిక భాషోద్యమానికి గిడుగు నాంది పలికారని, వాడుక భాష రాత భాషగా ఉండాలని పరితపించిన మహానుభావుడు గిడుగు వెంకట రామమూర్తి పంతులని తెలిపారు. కడప, అన్నమయ్య డిఇఒలు డాక్టర్ షేక్ షంషుద్దీన్, డాక్టర్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ మాతృభాష మాధుర్యం ఎనలేనిదని, ఉగ్గుపాలతో నేర్చుకున్న భాష ఎంతో ఉన్నతమైందని తెలిపారు. మనలోని భావవ్యక్తీకరణను తెలియజేయడానికి మాతృభాషను మించిన సాధనం మరొకటి లేదని పేర్కొన్నారు. తెలుగు భాష బాగా నేర్చుకున్న వారు ఇతర భాషలను కూడా నేర్చుకోగలుగుతారని చెప్పారు. ఎస్.వి. ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ వీర సుదర్శన్ రెడ్డి, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు మాట్లాడుతూ గిడుగు వెంకట రామమూర్తి పంతులు తెలుగు వ్యావహారిక భాషోద్యమానికి పాటుపడడంతోపాటు నాగరికతకు దూరంగా కొండల్లో జీవిస్తున్న ఆదిమ ప్రజల భాష అయిన సవర భాషకు వ్యాకరణం రాసి,లిఖిత భాషగా గుర్తింపు తెచ్చారని పేర్కొన్నారు. తెలుగు అధికార భాషగా, పరిపాలనా భాషగా కీర్తికెక్కుటకు గిడుగు పిడుగే మూల కారకుడు అని కొనియాడారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ట్రెజరర్ నరసింహారావు, నాయకులు, ఉపాధ్యాయులు హాజరయ్యారు.

తెలుగు వ్యావహారిక భాషా ఉద్యమ కర్త గిడుగు జయంతి సందర్భంగా తెలుగు భాషా దినోత్సవాన్ని జ్ఞాన్ విహార్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ గిడుగు రామ్మూర్తి పంతులు ఆయా ప్రాంతీయ భాషల్లో విద్య బోధిస్తే ప్రయోజనంగా ఉంటుందని, గ్రాంధిక భాష గ్రంథాలలో కనపడేదే కానీ వినబడేది కాదని, సామాన్యులకు ఏ భాష ద్వారా జ్ఞానం కలుగుతుందో అదే కావాలని గిడుగు రామ్మూర్తి పంతులు అన్నారని గుర్తు చేశారు. కార్యక్రమంలో జ్ఞాన్ విహార్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ డా.రవి శంకర్, పాఠశాల ప్రిన్సిపల్ కె.సువర్ణ, పాఠశాల వైస్ ప్రిన్సిపల్ డి.కశ్యప్, సభా అధ్యక్షులుగా పాఠశాల తెలుగు విభాగ అధిపతి డా.సిద్దార్ధ, భోదనా, భోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

కడప : తెలుగు భాష ఉద్యమ పితామహుడు గిడుగు వెంకట రామ్మూర్తి అని కడప ప్రభుత్వం బాలికల జూనియర్ కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ రమణీయ, అధ్యాపకులు డాక్టర్ అంజద్ అలీ అన్నారు. శుక్రవారం గిడుగు 162 వ జయంతి సందర్భంగా ఆర్కే రాయల్ కరీం సేవా సమితి ఆధ్వర్యంలో బాలికల జూనియర్ కళాశాల లో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆర్.కె. సేవాసమితి అధ్యక్షులు అబ్దుల్ షేక్ రాయల్ కరీముల్లా, అధ్యాపకు రాలు నీరజ, మహేశ్వరి, విద్యార్థినులు పాల్గొన్నారు.

బీరం పాఠశాలలో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

ఖాజీపేట : విశ్వవిఖ్యాత హాకీ క్రీడాకారుడు భారత హాకీ ఇంద్రజాల నైపుణ్యాన్ని ప్రపంచమంతటికి చాటి చెప్పి దేశాన్ని ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లిన మేజర్ ధ్యానచంద్ జయంతిని పురస్కరించుకొని బీరం శ్రీధర్ రెడ్డి పాఠశాలలో జాతీయ క్రీడ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. పాఠశాల కరస్పాండెంట్ బీరం సుబ్బారెడ్డి , చైర్ పర్సన్ సరస్వతమ్మ మాట్లాడుతూ క్రీడల ద్వారా కూడా మంచి భవిష్యత్తు ఉందని, చదువుతోపాటు క్రీడలూఎంతో అవసరమన్నారు. అనంతరం తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని గిడుగు రామమూర్తి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం నిర్వహించి, జాతీయ జెండాను ఎగరవేసి గౌరవ వందనం నిర్వహించారు. కార్యక్రమంలో విద్యా సంస్థల డైరెక్టర్ స్వాతి శ్రీకాంత్, ప్రిన్సిపల్ శ్వేత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వేంపల్లె : వ్యావహారిక తెలుగు పితామహుడైన గిడుగు రామమూర్తి పంతులు తెలుగు భాషోద్ధారకుడని పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి తులసిరెడ్డి కొనియాడారు. గిడుగు రామ్మూర్తి పంతులు 162వ జయంతి వేడుకలను శుక్రవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ మేరకు గిడుగు చిత్ర పటానికి పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి తులసిరెడ్డి ఘనంగా నివాళులర్పించారు. తెలుగు మాధ్యమంలో చదివిన వారికి ఉన్నత విద్యలో, ఉద్యోగాలలో రెండు శాతం అదనపు మార్కులు వేయాలని తులసిరెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ సుబ్రమణ్యం, పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ధృవ కుమార్ రెడ్డి ,ఉత్తన్న ,బద్రి ,వేమా రాజా పాల్గొన్నారు.

తెలుగు భాషను గ్రాంథికం నుండి వ్యావహారిక భాషలోకి తెచ్చిన గిడుగు రామ్మూర్తి పంతులను తెలుగు వారందరూ స్మరించుకోవాలని వక్తలు పేర్కొన్నారు. శుక్రవారం గిడుగు రామ్మూర్తి పంతులు 162వ జయంతిని పురస్కరించుకుని వేర్వేరుగాగా వేంపల్లెలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, ఇడుపులపాయ ట్రిపుల్ ఐటిలలో, జిల్లా పరిషత్ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నాగేంద్ర, ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు శ్రీనువాసులు, తెలుగు ఉపాధ్యాయులు ధర్మారెడ్డి, కృష్ణవేణి, పద్మజ, అధ్యాపకులు బాలకొండ గంగాధర్, డాక్టర్ మల్లేశ్వరమ్మ, గ్రంథాలయ అధికారి మాధవరావు, షఫీద్దీన్ తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

బ్రహ్మంగారి మఠం : అంతర్జాతీయ తెలుగు భాషా, క్రీడా దినోత్సవాలను పురస్కరించుకొని స్థానిక శ్రీ గోవిందమాంబ బాలికల ఉన్నత పాఠశాలలో వేడుకలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఒ.లక్ష్మణస్వామిరెడ్డి అధ్యక్షతన, సీనియర్ తెలుగు అధ్యాపకులు లెక్కల కొండారెడ్డి పర్యవేక్షణలో ఘనంగా నిర్వహించారు. తెలుగు భాషా దినోత్సవం అంతర్జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని మొదటిగా తెలుగు తల్లి చిత్రపటానికి హాకీ మాంత్రికుడు ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థుల చేత ఏర్పాటు చేసిన పెరేడ్ ప్రదర్శన ఆకట్టుకుంది. చివరగా సీనియర్ తెలుగు అధ్యాపకులు లెక్కల కొండారెడ్డిని, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయిని పుష్పలతను పాఠశాల అధ్యాపకులు సత్కరించారు కార్యక్రమంలో ప్రసాద్ రెడ్డి విజయలక్ష్మి, ఎలిజిబెత్ రాణి, కమలాంబి, ఓబులేష్, సంధ్యారాణి, సుమతి, పరిమళ, కళాభారతి, చెన్నమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎర్రగుంట్ల : పట్టణంలో ముద్దనూరు రోడ్డులో ఉన్న జడ్‌పిహెచ్ పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. హెచ్ఎం రామాంజనేయులురెడ్డి గిడుగు రామ్మూర్తి పంతులు చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. తెలుగు భాష గొప్పతనం గురించి వివరిస్తూ విద్యార్థులకు వక్తృత్వ పోటీలు, పద్యాలాపన, నాటికలు, ప్రసంగాలు నిర్వహించి, ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశామని హెచ్ఎం తెలిపారు. కార్యక్రమంలో తెలుగు పండితులు వెంకటప్రసాద్, ఉపాధ్యాయులు చంద్రఓబుల రెడ్డి, చాంద్ భాషా, రామాంజనేయ రెడ్డి, సునీత, విక్టోరియా రాణి, రవీంద్రారెడ్డి, ప్రమీల పాల్గొన్నారు.

సింహాద్రిపురం : మండల కేంద్రమైన సింహాద్రిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శుక్రవారం పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వ్యావహారిక తెలుగు పితామహుడు అని పిలువబడే మహాకవి, మహనీయుడు గిడుగు వెంకట రామమూర్తి పంతులు గారి జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి ప్రధానోపాధ్యాయుడు సతీష్ కన్నబాబు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలోతెలుగు ఉపాధ్యాయురాలు భగీరథమ్మ , ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పోరుమామిళ్ల : పట్టణంలోని శ్రీ వైష్ణవి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ పాఠశాలలో జాతీయ క్రీడా, తెలుగు భాష దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ డాక్టర్ ఆర్వి రామకృష్ణ, ప్రిన్సిపల్ కళ్యాణి, పాఠశాల ఇన్‌ఛార్జి కేశవరాయుడు, సిబిఎస్ఇ పావులాల వైస్ ప్రిన్సిపల్ నమిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గిడుగు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉమ్మడి జిల్లా డిఇఒలు, యుటిఎఫ్ నాయకులు

జాతీయ జెండాకు వందనం చేస్తున్న కరస్పాండెంట్, విద్యార్థులు

అధికారులకు సూచనలిస్తున్న కలెక్టర్

స్మార్ట్ కిచెన్ పనులు వేగవంతం

- 2న మంత్రి లోకేష్‌చే ప్రారంభం

- పరిశీలించిన కలెక్టర్

ప్రజాశక్తి-చింతకొమ్మదిన్నె

మండలంలో సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ షెడ్ ద్వారా డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం సరఫరాకు అన్ని ఏర్పాట్లను సంసిద్ధం చేస్తున్నారు. అందుకు సంబంధించిన పనులు వేగవంతంగా పూర్తి చేస్తున్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జడ్‌పి హైస్కూల్ ఆవరణలో అధునాతన వసతులతో నిర్మించిన సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ షెడ్‌ను కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి, సమగ్ర శిక్ష అభియాన్ రాష్ట్ర డైరెక్టర్ శ్రీనివాసరావు తోకలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సెప్టెంబర్ 2న విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో నూతన సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ షెడ్‌ను మంత్రిచే ప్రారంభించేందుకు జిల్లా యంత్రాంగం సన్నాహక ఏర్పాట్లను పూర్తి చేశామన్నారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం ద్వారా మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలకు భోజనాన్ని వండి సరఫరా చేసేందుకు జడ్‌పి ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆటోమేషన్ సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ షెడ్‌కు సంబంధించి వంట సామాన్లు, ఇతర మౌలిక సదుపాయాలను పరిశీలించామన్నారు. సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ షెడ్ ప్రారంభోత్సవానికి హాజరయ్యే మంత్రి వెంట పలువురు ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, వారితోపాటు అధిక సంఖ్యలో ప్రజలు వచ్చే అవకాశం ఉండడంతో పాఠశాల ప్రాంగణంలో భద్రతా ఏర్పాట్లు, పారిశుధ్యం, ఇతర ఏర్పాట్లపై సంబంధిత అధికారులకు ఆదేశాలు, సూచనలు ఇచ్చారు. కలెక్టర్ వెంట కడప ఆర్‌డిఒ జాన్ ఇర్విన్, ఆగ్రోస్ డిఎం జోయల్ విజయ్ కుమార్, ఎస్ఎస్ఎ, సంబంధిత శాఖల ఇంజినీరింగ్ అధికారులు, విద్యాశాఖ, రెవెన్యూ సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

వృద్ధులకు చీరలు పంపిణీ

ప్రజాశక్తి - కడప : రాష్ట్ర ప్రభుత్వ విప్, కడప శాసన సభ్యురాలు రెడ్డప్ప గారి మాధవి జన్మదిన సందర్భంగా కడప సబ్ జైల్ సమీపంలో ఉన్న శ్రీచౌడమ్మ వృద్ధాశ్రమంలో శుక్రవారం కడప 9వ డివిజన్ తెలుగుదేశం పార్టీ నాయకులు, శ్రీ సాయి యువజన సేవా సంఘం చైర్మన్ మలిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు. మందుగా కేక్ కట్ చేసి వృద్ధులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా మలిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ సామాన్యులు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, కార్యకర్తల కోసం నిరంతరం పాటుపడే వ్యక్తి ఎమ్మెల్యే మాధవి అని కొనియాడారు. రాబోవు రోజుల్లో ఆమె కడప ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాక్షించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఎం.వి కృష్ణారెడ్డి, తాడిపత్రి గంగాధర్, ఆనంద్ బాబు ,శివ , భాస్కర్ రెడ్డి,కొండాయపల్లె ప్రసాద్ నాయుడు, శ్రీ చౌడమ్మ వృద్ధాశ్రమం నిర్వాకులు ఇస్మాయిల్ పాల్గొన్నారు.

అర్హులకే పింఛన్లు ఇవ్వాలి

ప్రజాశక్తి-కడప అర్బన్ : రాష్ట్రంలో ఎక్కడ చూసినా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమలు చేసిన సంక్షేమం గురించి చర్చిస్తున్నారని, నకిలీ పింఛన్లు తొలగించి అర్హులకే పంచాలని టిడిపి జిల్లా అధికార ప్రతినిధి మన్నూర్ అక్బర్ అన్నారు. శుక్రవారం పాత బస్టాండ్‌లోని మన్నూరు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అభివృద్ధి, సంక్షేమం చేయాలంటే తెలుగు దేశం ప్రభుత్వానికే సాధ్యమన్నారు. రాష్ట్రంలో ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం 64 లక్షల మందికి ఎన్టీఆర్ సామాజిక పెన్షన్లు, 67 లక్షల మందికి తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, రాయితీ గ్యాస్ సిలిండర్లు, ఆర్‌టిసి బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, మెగా మెగా డిఎస్‌సి ద్వారా 16,347 టీచర్స్ ఉద్యోగాలు భర్తీ, ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు, ఆలయాల్లో దూప దీప నైవేద్యాలకు ఆర్థిక సహాయం, అర్చకులకు, ఇమామ్ మౌజన్లకు గౌరవ వేతనాలు పెంపు వంటి కార్యక్రమాలు అమలు చేస్తున్నారని చెప్పారు. వైసిపి ప్రభుత్వంలో నకిలీ వికలాంగుల సర్టిఫికెట్‌తో చలామణి అవుతున్న ఆరోగ్య వంతులను తొలగించి అర్హులకు వర్తింప చేయాలన్నారు.

మాట్లాడుతున్న మన్నూరు అక్బర్

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న వివి, రిజిస్ట్రార్

నానో టెక్నాలజీస్ పుస్తకం ఆవిష్కరణ

ప్రజాశక్తి - కడప అర్బన్

యోగి వేమన విశ్వవిద్యాలయం రసాయన శాస్త్ర శాఖ ఆచార్యులు కె.ఎస్.వి. కృష్ణారావు రచించిన 'కార్బోహైడ్రేట్ పాలిమర్ నానోటెక్నాలజీస్ ఎడిజైన్, డెవలప్మెంట్, యుటిలైజేషన్ అండ్ పెర్స్పెక్టివ్స్' పుస్తకాన్ని స్ప్రింగర్ ఇంటర్నేషనల్ పబ్లిషర్స్ ప్రచురించడం ప్రశంసనీయమని వైవియు విసి ప్రొఫెసర్ అల్లం శ్రీనివాసరావు అన్నారు. ఇన్ ఛార్జ్ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.పద్మ, ప్రిన్సిపల్ ప్రొఫెసర్ టి.శ్రీనివాస్‌తో కలసి తన ఛాంబర్లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్బోహైడ్రేట్ పాలిమర్ నానోటెక్నాలజీ అనువర్తనాలు రోజువారీ జీవితంలో కీలక పాత్ర పోషిస్తాయన్నారు. శక్తి, పర్యావరణం, ఆరోగ్యానికి సంబంధించిన పరిశ్రమలకు బహుముఖ వేదికను అందిస్తాయని తెలిపారు. ఈ పుస్తకం పారిశ్రామిక రసాయన శాస్త్రవేత్తలు, పర్యావరణ శాస్త్రవేత్తలు, ఔషధ శాస్త్రవేత్తలు, గ్రాడ్యుయేట్ విద్యార్థులకు కార్బోహైడ్రేట్ పాలిమర్ నానోటెక్నాలజీ సంక్లిష్ట లక్షణాలు, కార్యాచరణలను అర్థం చేసుకోవడంలో కీలకంగా ఉపకరిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా పుస్తక రచయిత కృష్ణారావును విసి అభినందించారు.

'గండి' హుండీ ఆదాయం రూ.40.71 లక్షలు

ప్రజాశక్తి - చక్రాయపేట

రాయలసీమ జిల్లాల్లో పవిత్ర పుణ్యక్షేత్రంగా ప్రసిద్ధి చెందిన గండిక్షేత్రంలో రామాలయంతో వెలసిన శ్రీవీరాంజనేయస్వామి దేవస్థానంలో శుక్రవారం హుండీ కానుకల లెక్కింపును ఆలయ అసిస్టెంట్ కమిషనర్ వెంకటసుబ్బయ్య గండి దేవస్థాన చైర్మన్ కావలి కృష్ణ తేజ ఆధ్వర్యంలో నిర్వహించారు. కడప దేవాదాయ శాఖ సి శివయ్య తనిఖీదారు పర్యవేక్షణలో హుండీల ద్వారా రూ.40,71,120 నగదు, 11.000 గ్రాముల బంగారు, మిక్సింగ్ వెండి వస్తువు 900.000 గ్రాములు, యుఆర్ఓ 10 దిర్హమ్స్ వచ్చిందని అధికారులు పేర్కొన్నారు. 36 రోజులకు గాను ఆదాయం వచ్చిందని ఏసి తెలిపారు. అధికారులు, దేవస్థాన ఉద్యోగులందరూ రాష్ట్ర ఉన్నతాధికారుల సూచన మేరకు సంప్రదాయ వస్త్రధారణతో లెక్కింపు నిర్వహించామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా దేవాదాయ శాఖ జి.మల్లికార్జున ప్రసాద్, ఆలయ ప్రధాన, ఉప ప్రధాన అర్చకులు కేసరి స్వామి, రాజా స్వామి, మాజీ చైర్మన్ కల్లూరు వెంకటస్వామి, చక్రాయపేట ఎపిజివి సిబ్బంది, అర్బన్ల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, సేవకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఉల్లాస్..అక్షర ఆంధ్ర ద్వారా శిక్షణ

ప్రజాశక్తి - వేముల

స్థానిక స్త్రీశక్తి భవన్లో ఉల్లాస్..అక్షర ఆంధ్ర కార్యక్రమం వాలంటీర్ టీచర్లకు శిక్షణ కార్యక్రమాన్ని వెలుగు అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ ఆంజనేయులు నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 2030 సంవత్సరం లోపు దేశంలో సంపూర్ణ అక్షరాస్యత సాధించే లక్ష్యం దిశగా ఉల్లాస్ అక్షర ఆంధ్ర కార్యక్రమం అమలు చేస్తున్నారని వివరించారు. మండలంలో గ్రామీణ ప్రాంతాలలో చదువు రాని 1450 మంది డ్వాక్రా మహిళలకు, 350 మంది పురుషులకు వాలంటీర్ టీచర్ల ద్వారా ఉచితంగా 100 రోజులలో 100 గంటలలో చదువు నేర్పించడమే ముఖ్య ఉద్దేశం అన్నారు. చదువు రాని వారికి నిజ జీవితంలో ఉపయోగపడే విద్యను సులువుగా నేర్పించడంలో భాగంగా డిజిటల్ లిటరసీ ఆడియో వీడియో విజువల్స్ ద్వారా నేర్పిస్తారన్నారు. ఒక వాలంటీర్ టీచర్ 10 మందికి మాత్రమే చదువు నేర్పించవలసి ఉంటుందని వాలంటీర్స్ టీచర్గా పనిచేసే వారికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున ప్రశంస పత్రం అందజేస్తారని చెప్పారు. కార్యక్రమంలో అడల్ట్ ఎడ్యుకేషన్ కో - ఆర్డినేటర్ రామకృష్ణ, కమ్యూనిటీ కో- ఆర్డినేటర్లు జ్యోతి, జైపాల్, హరికృష్ణ, గంగరాజు, నాగేశ్వరి, ఉపాధి హామీ మధుసూదన్ రెడ్డి, గ్రామ సమాఖ్య అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, వాలంటీర్ టీచర్లు పాల్గొన్నారు.

రోడ్డుపై మురుగు నీటిని తొలగించాలి

ప్రజాశక్తి - వేంపల్లె

స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో ప్రవహిస్తున్న మురుగు నీరు రోడ్డుపై ప్రవహించకుండా పనులు చేపట్టాలని అధికారులను సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు కోరారు. శుక్రవారం స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో ప్రవహిస్తున్న మురుగు నీటిని రోడ్డు భవనాల శాఖ ఎఇ మనోహర్ రెడ్డి, నాగభూషణం రెడ్డిలతో కలిసి సర్పంచ్ పరిశీలించారు. డ్రెయినేజీ కాలువ అసంపూర్తిగా ఉండడంతో రోడ్డుపై మురుగునీరు ప్రవహించడం వల్ల పాదచారులకు, వాహనాదారులకు చాలా ఇబ్బంది మారిందన్నారు. మురుగునీటిలో వాహనాలు వెళ్లే సమయంలో ప్రజలపై పడుతుందన్నారు. డ్రెయినేజీ కాలువల్లో వస్తున్న మురుగు నీటిని పాత కాలువలోకి పోయే విధంగా కలపాలని కోరారు. పాత కాలువ కూడ పూడి పోవడంతో నీరు వెళ్లేందుకు అవకాశం లేకుండా పోయిందని అధికారులు సర్పంచ్ దృష్టికి తెచ్చారు. ప్రస్తుతం పాత కాలువలోకి నీరు పోయే విధంగా చేయాలని కోరారు. సర్పంచ్ ఆదేశాల మేరకు జెసిబితో కాలువను తీసి కొద్ది మేరకు ఉపసమనం కల్పించారు. రోడ్డుపై మురుగు నీరు ప్రవహించకుండా ప్రత్యమ్నాయం తప్పకుండా చేస్తానని సర్పంచ్ ప్రజలకు హామీ ఇచ్చారు. ఇయన వెంట పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

ఆటో చోరీ కేసులో నిందితుడి అరెస్టు

ప్రజాశక్తి - కడప అర్బన్

చిన్నచౌక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కాలనీలో ఆటో చోరీ కేసులో నిందితుడిని చిన్నచౌక్ పోలీస్‌లు అరెస్టు చేశారు. గురువారం కాలనీలో ఆటోను గుర్తుతెలియని వ్యక్తి చోరీ చేసినట్లు ఆటో యజమాని కడప నగరంలోని చిన్నచౌక్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఎస్ఐలు ఎన్. రాజారాజేశ్వర్‌రెడ్డి పి.రవికుమార్ తన సిబ్బందితో ఒక ప్రత్యేక బృందం గా ఏర్పాటు చేశారు. సిసి కెమెరాలు పరిశీలించి ముద్దాయిని గుర్తించి టెక్నికల్ ఎవిడెన్స్ ఆధారంగా ఒక్కరోజులోనే అరెస్టు చేశారు. తాడిపత్రి-తిరుపతి బైపాస్ రోడ్డు లోని చలమారెడ్డిపల్లి క్రాస్ రోడ్డు వద్ద నిందితుడిని అరెస్టు చేసి, అతని వద్ద ఉన్న ఆటోను స్వాధీనం చేసుకున్నారు. ఆటో విలువ సుమారు ఒక లక్ష ఉంటుంది. నిందితుడు కడప నగరం ఎన్జీవో కాలనీకి చెందిన తుమ్మలూరు అనిల్ కుమార్‌గా గుర్తించారు. నిందితుడిపై గతంలో ఏడు క్రిమినల్ కేసులు వివిధ పోలీస్ స్టేషన్ లలో నమోదు అయ్యాయి. కార్యక్రమంలో సిఐ ఓబులేసు, ఎస్ఐలు హెడ్ కానిస్టేబుల్ ఖాదర్ హుస్సేన్, ప్రదీప్ కుమార్, సుధాకర్ యాదవ్, మాధవరెడ్డి పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీ

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలోని ఎరువులు, పురుగు మందుల దుకాణాలను శుక్రవారం విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్, వ్యవసాయ అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విజిలెన్స్ సిఐ శివన్న, మైదుకూరు డివిజన్ ఎడిఎ కృష్ణమూర్తి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎరువులను ఎంఆర్పి ధరలకే విక్రయంచాలని పేర్కొన్నారు. అధిక ధరలకు అమ్మకాలు చేసినట్లు తెలిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ఎరువులను డిబిటి విధానంలో పంపిణీ చేయాలన్నారు. ఈ-పాస్ యంత్రాల్లో ఎరువుల నిలువలకు దుకాణంలో అందుబాటులో ఉన్న ఎరువులు సమానంగా ఉండాలన్నారు. యూరియాతోపాటు ఇతర ఏ ఎరువులను రైతులకు బలవంతంగా ఇవ్వకూడదన్నారు. నాలుగు దుకాణాల్లో తనిఖీలు నిర్వహించి రూ. 5658 విలువ గల ఎరువులను స్టాఫ్ సేల్ కింద సీజ్ చేశారు. కార్యక్రమంలో ఎఒ దేవి పద్మలత, సిబ్బంది పాల్గొన్నారు.

ఎరువుల దుకాణంలో తనిఖీలు చేస్తున్న అధికారులు

రుణాల మంజూరుకు బ్యాంకర్లు చొరవ చూపాలి

- కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

ప్రజాశక్తి - కడప

వ్యవసాయ అనుబంధ రంగాలకు విరివిగా రుణాలు మంజూరుకు బ్యాంకర్లు చొరవ చూపాలని కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా సచివాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో సిసి, డిఎల్ఆర్సి సమావేశం సంబంధిత అధికారులతో ఎల్డి ఎం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సకాలంలో పంట రుణాలు మంజూరు చేయాలని సూచించారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను ప్రాధాన్యతా రంగానికి సంబంధించి రూ.17603.11 కోట్లు రుణాల మంజూరు లక్ష్యం కాగా 2025 జూన్ 30 నాటికి రూ.5870.08 మంజూరు చేశామని చెప్పారు. ఇందులో పంట రుణాల మంజూరు లక్ష్యం రూ.12820.కోట్ల గాను రూ.4526.72 కోట్లతో 35.30 శాతం పూర్తి చేశామన్నారు. 2025- 26 ఆర్థిక సంవత్సరంలో బ్యాంకు లింకేజ్ రుణాల లక్ష్యం రూ.1016.49 కోట్లు కాగా ఇప్పటి వరకు రూ.424.86 కోట్లు మంజూరు చేశామన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబనకు రుణాలు మంజూరుకు కార్యాచరణ ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని చెప్పారు. .వ్యవసాయ అనుబంధ రంగాలైన ఉద్యాన వన, పట్టు పరిశ్రమ, పశు సంవర్ధక, సంబంధిత శాఖలు బ్యాంకర్లుతో సమన్వయం చేసుకొని ఈ ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు సమిష్టిగా పని చేయాలని ఆదేశించారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు స్వయం ఉపాధి కల్పనకు అమలు చేస్తున్న పథకాల నిమిత్తం అందిన దరఖాస్తులను బ్యాంకర్స్ సకాలంలో పరిశీలించి అర్హులందరికీ రుణాలు మంజూరయ్యేలా చొరవ చూపాలన్నారు. సమావేశంలో ఎల్డిఎం జనార్ధన, డిఆర్డిఎ, మెప్మాపీడీలు రాజ్య లక్ష్మి, కిరణ్ కుమార్, జిల్లా వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులు చంద్ర నాయక్, రవి చంద్ర బాబు, యూనియన్ బ్యాంక్ రీజినల్ హెడ్ లక్ష్మీ తులసి, నాబార్డ్ డిడిఎం విజయ విహారి, ఆర్ఎం ఎస్బిఐ కృష్ణ కిషోర్, వివిధ బ్యాంకు శాఖల అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

ముగిసిన డిఎస్సి సర్టిఫికెట్ల పరిశీలన

ప్రజాశక్తి - కడప అర్బన్ : మెగా డిఎస్సి-2025 ఉత్తీర్ణులైన అభ్యర్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్ శుక్రవారంతో ముగిసింది. రాయలసీమ జోన్ పరిధిలో 1247 మంది అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలనకు హాజరు కావాల్సి ఉంది. ఇందులో 17 మంది వివిధ కారణాలతో హాజరు కాలేకపోయారు. అధికారులకు తాము వస్తామని సమాచారం అందజేశారు. వీరి సర్టిఫికెట్లను శనివారం డిఇఒ కార్యాలయంలో అధికారులు పరిశీలించనున్నారు. ఇంకా ఆర్థో, విజువల్ సర్టిఫికెట్లు ఉన్న వారు రిమ్స్‌లో, చెవిటి సర్టిఫికెట్లు ఉన్నవారు కర్నూలు ప్రభుత్వాస్పత్రిలో హాజరు కావాల్సి ఉంది. ప్రశాంతంగా సర్టిఫికెట్ల పరిశీలన ముగియడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. ఇక్కడ ఎలాంటి సమస్యలు రాకుండా పటిష్ట చర్యలు, సౌకర్యాలు కల్పించడంతో ప్రక్రియను పూర్తి చేశామని డిఇఒ షంషుద్దీన్ పేర్కొన్నారు.

ఎస్ఐ చొరవతో రక్షణ గోడకు మరమ్మతు

ప్రజాశక్తి - వల్లూరు : వల్లూరు మండలం ఆదినిమ్మాయపల్లి కెసి కెనాల్ రక్షణ గోడ నిర్మాణం ప్రమాదకరంగా ఉండడంతో వల్లూరు ఎస్ఐ పెద్ద ఓబన్న గమనించి గోడకు మరమ్మతు చేసి శుక్రవారం పూర్తి చేయించారు. ఎన్నో రోజులుగా గోడ దెబ్బతినడంతో ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారు పట్టించుకోలేదు. ఆది నిమ్మాయపల్లి ఆనకట్ట పర్యాటక కేంద్రం కాబట్టి దూర ప్రాంతాల నుంచి ప్రాంతాల నుంచి పర్యాటకులు ఎక్కువగా సందర్శిస్తూ ఉంటారు. అధిక సంఖ్యలో ద్విచక్ర వాహనాలు, కార్లు నిత్యం ప్రయాణిస్తూ ఉంటాయి. వీటిని దృష్టిలో ఉంచుకుని ఎస్ఐ పెద్ద ఓబన్న ప్రమాదం చోటు చేసుకోకుండా ముందస్తుగా కెసి కెనాల్ గోడకు మరమ్మతు చేయించారు. ప్రహరీ ఏర్పాటు చేయడంతో ఆయన్ను గ్రామస్తులు, ప్రయాణికులు శభాష్ పోలీస్ అంటూ ప్రశంసలు కురిపించారు.

రక్షణ గోడను పరిశీలిస్తున్న ఎస్ఐ

బండలాగుడు పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-వేంపల్లె

మండలంలోని కత్తులూరు పంచాయతీ పరిధి తాటిమాకులపల్లె గ్రామంలో బండలాగుడు పోటీలను పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి శుక్రవారం ప్రారభించారు. గ్రామంలో వెలిసిన శ్రీ శ్రీయోగానంద గురివిరెడ్డి స్వామి 14వ ఆరాధోన్సవానికి ముఖ్య అతిథిగా హారయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బండలాగుడు పోటీలను ఆయన ప్రారంభించారు. మొదటి బహుమతిని బోజ్జ ఓబుల్ రెడ్డి రూ.50 వేలు, రెండో బహుమతి తేజేశ్వరరెడ్డి రూ 40 వేలు, మూడవ బహుమతినంద్యాల విశ్వనాథ్‌రెడ్డి రూ 30 వేలు, నాల్గవ బహుమతి ఎద్దుల రవీంద్రనాథ్‌రెడ్డి రూ 20 వేలు, ఐదో బహుమతి లింగారెడ్డి శ్రీకాంత్ రెడ్డి రూ 10 వేలులను గెలుపొందారు. బహుమతులను ఎమ్మెల్సీ సతీమణి ఉమాదేవి చేతుల మీదుగా బహుమతులను ప్రదానం చేశారు.ఆశ్రమ నిర్వహణ కమిటీ చైర్మన్ పి.వి మోహన్‌రెడ్డి, ఆర్ఎల్‌వి. ప్రసాద్ రెడ్డి, ఉత్తయ్య, శేఖర్ రెడ్డి ,పి రామకృష్ణారెడ్డి ,శ్రీరామ్ రెడ్డి, శివారెడ్డి, రమణారెడ్డి, అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, నాగరాజు ,రమణ పాల్గొన్నారు.

రాయితీతో డ్రోన్ పరికరం పంపిణీ

ప్రజాశక్తి - ముద్దనూరు : రైతులకు వ్యవసాయాన్ని సులభతరం చేసేందుకు ప్రభుత్వం రాయితీ ద్వారా డ్రోన్ అందిస్తుందని వ్యవసాయ శాఖ ఎడిఎ రామ మోహన్ రెడ్డి తెలిపారు. తిమ్మాపురం గ్రామంలో శుక్రవారం ఎఒ వెంకట కృష్ణారెడ్డి శ్రీరామ రైతుమిత్ర సంఘం రైతులకు రాయితీతో డ్రోగో డ్రోన్ పరికరాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ డ్రోన్ రూ.9 లక్షల 80 వేలు కాగా రాయితీ 80 శాతం పోను రైతు వాటా 20 శాతం చెల్లించాల్సి ఉంటుందన్నారు. డ్రోగో డ్రోన్ పరికరం పని చేసే విధానం, ఉపయోగించే పద్ధతిని కంపెనీ ఉద్యోగి డెమో రూపంలో చేసి వివరించారు. కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ రాజుల సురేంద్రనాథ్ రెడ్డి,యూనియన్ బ్యాంక్ మేనేజర్ సుదర్శన్,గ్రూప్ కన్వీనర్ రమేష్ రెడ్డి, ఉత్తమారెడ్డి, రామ సుబ్బారెడ్డి, డ్రోగో డ్రోన్ కంపెనీ ఉద్యోగి గురు మహేంద్ర పాల్గొన్నారు.

నీటిపారుదల ప్రాజెక్టుల అభివృద్ధికి కృషి

ఇరిగేషన్ చీఫ్ ఇంజినీర్ పిండిపోలు శ్రీరామచంద్రమూర్తి

ప్రజాశక్తి- కడప సిటీ

రాష్ట్రంలోని పోలవరం, తెలుగుగంగ, శ్రీశైలం వంటి పలు ప్రముఖ నీటిపారుదల ప్రాజెక్టుల అభివృద్ధికి అవిరళ కృషి చేశానని ఇరి గేషన్ చీఫ్ ఇంజినీర్ పిండిపోలు శ్రీరామచంద్రమూర్తి పేర్కొన్నారు. ఈనెల 31న ఉద్యోగ విరమణ చేయనున్న నేపథ్యంలో కలిసిన ప్రజాశక్తితో చీఫ్ ఇంజినీర్ మాట్లాడుతూ 1963లో తూర్పుగోదావరి జిల్లా దాక్షరామం మండల కేంద్రానికి చెందిన పిండి పోలు వీరభద్ర రావు, శేషమ్మ దంపతులకు జన్మించానన్నారు.1968 నుంచి ద్రాక్షా రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఒకటి నుంచి టెన్త్ వరకు విద్యాబ్యాసం చేశానన్నారు. 1978-1980 వరకు తూర్పుగోదావరి జిల్లా రామచంద్రాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివానని తెలిపారు.1980 నుంచి 1984 వరకు ఆంధ్రా యూనివర్శిటీలో టి.టెక్ పూర్తి చేశానన్నారు. 1985లో పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఎంపిక య్యానన్నారు. 1986లో నెల్లూరు జిల్లాలోని వెంకటగిరి తెలుగుగంగ ప్రాజెక్టులో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌గా విధులు నిర్వహించాన న్నారు.1991లో బదిలీపై పశ్చిమగోదావరి జిల్లా నరసాపురంలో సైక్లోన్ రీకన్‌స్ట్రక్షన్ ప్రాజెక్టులో పని చేశానన్నారు. 1997లో ఉద్యోగోన్నతిపై డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌గా పోలవరం ప్రాజెక్టులో పని చేశానని తెలిపారు. 2007లో ఉద్యోగోన్నతిపై ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌గా పోలవరం ప్రాజెక్టులో పని చేశానని తెలిపారు. 2017 ఉద్యోగోన్నతిపై సూపరింటెండెంట్ ఇంజినీర్‌గా కర్నూలు ఇరిగేషన్ సర్కిల్ ఎస్ఇగా విధులు నిర్వహించానన్నారు. 2021లో బదిలీపై కర్నూలు జిల్లాలోని శ్రీశైలం ప్రాజెక్టు ఎస్ఇగా విధులు నిర్వహించానని తెలిపారు. 2025 జూన్‌లో ఉద్యోగోన్నతి పొంది కడప చీఫ్ ఇంజినీర్ ప్రాజెక్ట్స్ పని చేస్తూ ఈనెలాఖరున ఉద్యోగ విరమణ చేస్తున్నానని తెలిపారు. తన 39 ఏళ్ల సుదీర్ఘ సర్వీసులో నీటి ప్రాజెక్టుల నిర్మాణాలకు సంబంధించిన గుర్తుంచుకోదగిన స్మృతులు, జ్ఞాపకాలు ఉన్నాయని తెలిపారు. తన వృత్తి జీవితంలో పలువురు కలెక్టర్లు, ఇన్‌ఛార్జి మంత్రుల చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలను అందుకున్నానని గుర్తు చేసుకున్నారు. తన వృత్తి జీవితంలో రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు ఎడమ కాల్వ పూర్తి చేసి రైతులకు నీళ్లందించడం సంతృప్తిని కలిగించిందని తెలి పారు.



బ్రోచర్లు ఆవిష్కరిస్తున్న అధికారులు

సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తత అవసరం

ప్రజాశక్తి - బ్రహ్మంగారి మఠం

సైబర్ నేరగాళ్లపట్ల ఎప్పటికప్పుడూ అప్రమత్తంగా ఉండాలని పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులరెడ్డి పేర్కొరన్నారు. జడ్. కొత్తపల్లిలో హెల్త్ ఎడ్యుకేషన్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో రిజర్వ్ బ్యాంక్ వారి సౌజన్యంతో డిజిటల్ లావాదేవీలు సైబర్ క్రైమ్స్‌పై గ్రామస్తులకు, పొదుపుసంఘాల మహిళలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్య జీవితంలో ప్రతి ఒక్కరూ సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉంటూ జాగ్రత్తగా వ్యహరించాలన్నారు. ఒటిపిలు షేర్ చేయడం, ఇకెవైసి అనే ఫోన్ కాల్స్‌కు స్పందించడం, ఆధార్ అప్‌డేట్ అంటూ ఇతరత్రా మెసేజ్‌లకు, కాల్స్‌కు స్పందించరాదని చెప్పారు. డిజిటల్ లావాదేవీలు ఎంతో అవసమన్నారు. సమయం వృథా కాకుండా డిజిటల్ లావాదేవీల ద్వారా ప్రతి ఒక్కరూ కూడా ఆర్థిక లావాదేవీలు కొనసాగించాలన్నారు. హెడ్స్ కో-ఆర్డినేటర్ కె.ఉదయ్ కుమార్ మాట్లాడుతూ బ్యాంకుల ద్వారా ఆర్థిక లావాదేవీలు కొనసాగిస్తూ మీ బిడ్డలకు ఎడ్యుకేషన్ లోన్ ద్వారా ఉన్నత చదువులు చదివించి జీవితంలో స్థిరపడాలని పేర్కొన్నారు. పొదుపు మహిళలు సైబర్ క్రైమ్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలని, మొబైల్ గేములు స్క్రీన్‌షాట్‌లు సోషల్ మీడియాలో విషింగ్ కాల్స్ ఫిషింగ్ కాల్స్ లోన్ యాప్స్ పట్ల అప్రమత్తంగా ఉంటూ జాగ్రత్తగా ఉండాలని చెప్పారు. హెడ్స్ సంస్థ అధ్యక్షుడు కృష్ణ యాదవ్ మాట్లాడుతూ సైబర్ క్రైమ్స్‌కు గురైన వారికి 1930 నంబర్ రక్షణగా ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా సైబర్ క్రైమ్స్‌పై అవగాహన కల్పించే పోస్టర్స్ పాంప్లెట్స్‌ను విడుదల చేశారు. రాట సంస్థ కళాకారుల బృందం సైబర్ క్రైమ్స్ పై తమ పాటల ద్వారా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రామ పాఠశాల ఉపాధ్యాయురాలు జి. విజయ, పొదుపు మహిళలు ప్రజలు పాల్గొన్నారు.

నేడు వైసిపి విస్తృత స్థాయి సమావేశం

ప్రజాశక్తి -మైదుకూరు రూరల్: స్థానిక కడప రోడ్డులోని వైసిపి కార్యాలయంలో శనివారం ఉదయం 9 గంటలకు ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నామని మండలంలోని వైసిపి నాయకులు, అభిమానులు, కార్యకర్తలు ప్రజాప్రతినిధులు తరలివచ్చి విజయంతం చేయాలని వైసిపి జిల్లా జనరల్ సెక్రెటరీ రాఘవరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కార్యక్రమానికి వైసిపి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామి రెడ్డి హాజరవుతారన్నారు.

రేపు శ్రీచైతన్య పాఠశాలలో కంటి పరీక్షలు

ప్రజాశక్తి - వేంపల్లె : స్థానిక శ్రీ చైతన్య పాఠశాల ఆవరణంలో 31న కంటి పరీక్షలు నిర్వహించనున్నట్లు మానవతా సేవా సంస్థ చైర్మన్ చక్రపాణిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. వేంపల్లె మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శ్రీవెంకటేశ్వర అరవింద్ కంటి ఆసుపత్రి, తిరుపతి ఆధ్వర్యంలో గతంలో కంటి ఆపరేషన్ చేయించుకున్నవారు కూడా చెకప్ చేయించుకోవాలని కోరారు. 30 రోజుల కిందట అరవింద్ కంటి ఆసుపత్రి వారు తిరుపతిలో కంటి అపరేషన్లు చేశారన్నారు. కంటి అపరేషన్లు చేయించుకున్న వారికి 30 రోజులు దాటడంతో వారందరికి కంటి పరీక్ష చేస్తారన్నారు. గతంలో కంటి అపరేషన్లు చేయించుకున్న వారందరూ తప్పకుండా వచ్చి కంటి పరీక్షను చేయించుకోవాలని కోరారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు పరీక్షలు చేస్తామన్నారు.

జర్నలిస్టుల అక్రిడిటేషన్ గడువు పొడిగింపు

ప్రజాశక్తి - కడప: రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల గడువు ముగుస్తున్న నేపథ్యంలో అక్రిడిటేషన్ కార్డుల కాలపరిమితిని మరో మూడు నెలలు పాటు పొడిగిస్తున్నట్లు సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు శ్రీ హిమాన్షు శుక్ల శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రస్తుతం ఆగస్టు 31 వరకు అక్రిడిటేషన్ కార్డులు కలిగి ఉన్న పాత్రికేయులకు మాత్రమే మరో మూడు నెలలు, 1 సెప్టెంబర్, నుంచి నవంబర్ 30 వరకు లేదా నూతన అక్రిడిటేషన్ కార్డులు జారీ అయ్యే పొడగిస్తున్నట్లు తెలిపారు.

సిమెంట్ రోడ్లు వేయించాలని వినతి

ప్రజాశక్తి-ఎర్రగుంట్ల

పట్టణంలోని ప్రకాష్ నగర్‌లో చిన్నపాటి వర్షం వస్తే వీధులన్నీ నీరు నిల్వ ఉండి బురదమయంగా మారుతోందని. దీని వల్ల స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వైసిపి జమ్మలమడుగు క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షుడు మోపూరి ప్రశాంత్ తెలిపారు. శుక్రవారం కమిషనర్ శేషఫణీ కలిసి సిమెంట్ రోడ్లు వేయించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ రెండేళ్లుగా ప్రకాష్‌నగర్‌లో ముఖ్యంగా స్కూలుకు వెళ్లే దారిలో చిన్నపాటి వర్షం వచ్చినా నీరు నిల్వ ఉంటుందని తెలిపారు. విద్యార్థులు స్కూలుకు వెళ్లేందుకు నానా అవస్థలు పడుతున్నారని తెలిపారు. అధికారులకు సమస్యను విన్నవించినా పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కోట్ల రూపాయలతో పట్టణంలో వర్కులు జరుగుతున్నాయని, ఎస్‌సి కాలనీ మాత్రం అధికారులు, నాయకులు పట్టించుకోవడంలేదని విమర్శించారు.

ఘనంగా వినాయక విగ్రహాల నిమజ్జనం

మైదుకూరులో వేలంలో లడ్డును దక్కించుకున్న నరసింహులు

ప్రజాశక్తి - చాపాడు

మైదుకూరు మండల పరిధిలోని గ్రామాలలో శుక్రవారం వినాయక విగ్రహాల నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సలవరం గ్రామంలో స్వామివారి లడ్డును వేలంపాట నిర్వహించారు. గ్రామానికి చెందిన వనిపెంట చెన్నారెడ్డి గారి వీరారెడ్డి రూ. ఒక లక్ష పాట పాడి దక్కించుకున్నారు. అలాగే కలశం చెంబు, చెరుకు గడేలు రూ. 4600కు వనిపెంట నాగ మల్లేశ్వర రెడ్డి అందుకున్నారు. అలాగే తిప్పిరెడ్డిపల్లి గ్రామంలో లడ్డు రూ.1.20 లక్షలకు కశెట్టి నరసింహులు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మండల పరిధిలోని కుచ్చుపాప గ్రామంలో వినాయక స్వామి నిమజ్జనం సందర్భంగా శుక్రవారం లడ్డూ వేలం పాట నిర్వహించారు. గ్రామానికి చెందిన నంద్యాల మహేష్ యాదవ్ రూ.1.30 లక్షలకు వేలం పాటలో లడ్డూను దక్కించుకున్నారు. పలు గ్రామాలలో స్వామివారి నిమజ్జనంను ఘనంగా నిర్వహించారు. అల్లాడుపల్లె ,అన్నవరం గ్రామాల వద్ద కుందూ బ్రిడ్జీ వద్ద నిమజ్జనం నిర్వహించారు. ఎస్ఐ చిన్న పెద్దయ్య భద్రత ఏర్పాట్లు పర్యవేక్షించారు. **మైదుకూరు :** శ్రీ వరసిద్ధి వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మైదుకూరులోని బద్వేల్ రోడ్డు, శీలంనగర్‌లో నిర్వహించిన గణపతి లడ్డూ వేలంపాట రికార్డు స్థాయిలో ధర పలికింది. స్థానిక మున్సిపల్ చైర్మన్ శ్రీ మాచనూరు చంద్ర లడ్డూను ఏకంగా రూ. 2,16,000 దక్కించుకున్నారు. **కడప అర్బన్:** వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా శుక్రవారం నాగరాజుపేటలో వినాయకుడు విగ్రహం వద్ద వికాస్ విద్యాసంస్థల కరస్పాండెంట్ సుల్తాన్ బాబా ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వినాయక చవితి పండగకు అన్నదానం కార్యక్రమం నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. కుల,మతాలకు అతీతంగా అన్నదానం కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం ఎంతో సంతోషకరమన్నారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ షఫీ, రవి, నారాయణ, హర్షనాని, మహేష్, మహిళలు, నిర్వాహకులు పాల్గొన్నారు. **సింహాద్రిపురం :** మండలంలో ఘనంగా వినాయక నిమజ్జనం వేడుకలు నిర్వహించారు. శుక్రవారం మండల కేంద్రమైన సింహాద్రిపురం తోపాటు పలు గ్రామాలలో మూడు రోజులుగా విశేష పూజలు అందుకున్న వినాయకుని బ్యాండ్ మేళాలతో గ్రామోత్సవం నిర్వహించి సమీపంలోని కుంటలు, కాలువలలో నిమజ్జనం చేశారు. **కడప :** కడప నగరం ఎర్రముక్కపల్లె, కొత్త శివాలయం వీధిలో కీర్తిశేషులు ఎర్ర బోయిన కన్నా సతీమణి ఎర్రబోయిన రమాదేవి ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవాల సందర్భంగా శుక్రవారం సాయంత్రం మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముగ్గుల పోటీలలో న్యాయ నిర్ణేతలు ప్రకారం గెలుపొందిన విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు, కన్సలేషన్ బహుమతులు మహిళలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎర్రబోయిన రమాదేవి మాట్లాడుతూ ప్రతి మహిళ ముగ్గుల పోటీలో పాల్గొనడం ఆనందంగా ఉందని తెలిపారు. ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎర్రబోయిన సాయి గణేష్, ఎర్రబోయిన సుబ్బరాయుడు, ఎర్ర బోయిన కృష్ణవేణి, ఎస్ బాలసుబ్రమణ్యం, ఎస్ సాయి శిల్ప, జి. జగన్ మోహన్, జి.సాయి బిందు, డి. నవీన్ కుమార్, వై.సాయిని, వాసవి, సింగన బోయిన భారతి, సింగన బోయిన యశ్వంత్ , కళ్యా సుధాకర్, టేకూరి సుదర్శన్, టేకూరి వేదవతి, సావిత్రి, పార్వతి, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. **కడప సిటీ :** కడప నగరంలోని విజయ దుర్గ కాలనీలోని 4వ రోడ్డులో వరసిద్ధి వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకొని ఘనంగా నిమజ్జనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం కార్యక్రమం చేశారు. కార్యక్రమంలో కాలనీ ప్రముఖులు గోవిందు నాగరాజు, ఆర్ సుధాకర్, ఏసీ కొండారెడ్డి, పల్లా రాధాకృష్ణ, సిఆర్ఐ సునీల్ జయంత్, సంగినాదం ఆంజనేయులు, రామయ్య చిట్ ఫండ్స్ అధినేత రమేష్, రాజారెడ్డి, సుదర్శన్ రెడ్డి, తిమ్మారెడ్డి సాంబశివరెడ్డి, సుబ్బన్న, గుత్తి వేణు, రఘునాథ్ నాయుడు, విజయదుర్గా కాలనీ వాసుల ప్రజలు, భక్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జమ్మలమడుగు రూరల్ : పట్టణంలోని జగ్గయ్య కాలనీ వీధిలో సి. దుర్గాప్రసాద్ నల్ల గణనాథుని విగ్రహాన్ని ప్రతిష్టించారు. పట్టణంలో దాదాపు 200 విగ్రహాలు ఉంటే అందులో ఈ విగ్రహం ఒక్కటి ప్రత్యేకతను చాటుకుంది. నల్ల గణనాథుని చూడటానికి రెండు రోజుల నుంచి పట్టణంలోని వారు అధిక సంఖ్యలో భక్తులు వచ్చి స్వామి వారిని దర్శించుకొని వెళుతున్నారు.. విగ్రహం ప్రత్యేకతను, విశిష్టతను దుర్గా ప్రసాద్ వివరించారు. శని, ఆదివారాల్లో వీధిలో అన్నదాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఆదివారం విగ్రహ నిమజ్జనం ఉంటుందని అన్నారు. **బ్రహ్మంగారిమఠం :** మండలంలోని సోమిరెడ్డి పల్లెలో కొలువుదీరిన వినాయకుడు మూడు రోజులపాటు పూజలు అందుకొని శుక్రవారం సోమిరెడ్డి పల్లె మాడవీధులలో భక్తులకు దర్శనమిస్తూ నిమజ్జనానికి బయలుదేరారు. స్వామివారు నిమజ్జనానికి బయలుదేరాక ముందు స్వామివారి వద్ద మూడు రోజులపాటు పూజలు అందుకున్న లడ్డు, చెరుకు, కలశం స్వామి వారి వస్తువులను వేలంపాట నిర్వహించారు. సోమిరెడ్డిపల్లిలో వినాయకుడు లడ్డు వేలం పాటను పోచంరెడ్డి మంగమ్మ గారి పెద్ద సుబ్బిరెడ్డి రూ. 56 వేలకు దక్కించుకున్నారు. ధన మాలను రూ. 27 వేలకు చవ్వా సుబ్బిరెడ్డి పాట పాడి దక్కించుకున్నారు. కలశం చెంబును రూ.2700 వేలకు పాట పాడి ఉప్పతి టైలర్ చలపతి పాట పాడి దక్కించుకున్నారు. ఉత్సవాలకు సహకరించిన ఉభయ దాతలకు కమిటీ సభ్యులు సన్మానం చేశారు. **వేముల :** మండలం వ్యాప్తంగా వినాయక నిమర్జనం ఘనంగా నిర్వహించారు. మూడురోజుల పాటు పూజలు నిర్వహించి శుక్రవారం నిమర్జనం వేడుకలు నిర్వహించారు. 'జై బోలో గణేష్ మహా రాజ్‌కి' అని నినాదాలతో హోరెత్తించారు. గొందిపల్లెలో లడ్డు వేలం పాట నిర్వహించగా యర్రగుండు వెంకట రమణ రూ. 35 వేలకు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం చేశారు. వినాయక ఊరేగింపులో ఏర్పాటు చేసిన కోలాటం, పలు కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. **పులివెందుల రూరల్ :** పట్టణంలోని మారుతి థియేటర్ సమీపంలో కొలువుదీరిన ఏకలవ్య విగ్నేశ్వరుని మండపంలో విగ్నేశ్వరునికి మూడో బహుమతి వచ్చిందని మండప నిర్వహకులు చిన్న తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, మున్సిపల్ వైఎస్ చైర్మన్ వైఎస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వంప్రసాద్, పట్టణ అధ్యక్షుడు గంగాధర్ రెడ్డి పాల్గొని స్వామి వారిని దర్శించుకొని వివిధ ప్రసాదాలు అందు కున్నారు. ఈ సందర్భంగా చిన్న వారిని ఘన స్వాగతం పలికి దుశాల్వాతో పూలహారాలతో సత్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ హఫీజ్, పెద్ద వీరయ్య, చోటు పాల్గొన్నారు.

కడప : ముగ్గుల పోటీల్లో బహుమతులు అందుకున్న మహిళలు

బి.మఠం : లడ్డు దక్కించుకున్న పెద్ద సుబ్బిరెడ్డి

జమ్మలమడుగులో ఏర్పాటు చేసిన విగ్రహం